# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 10 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5


# క్యాన్సర్ రహిత సమాజం కోసం
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలి
### మంత్రి గంగుల కమలాకర్




కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్09( మనంన్యూస్): కేన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ శ్వేతా హోటల్ లో గౌతమి ఫౌండేషన్ నిర్వాహకులు డా. గౌతమి –రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరంభ్ ' కార్యక్రమానికి బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై , జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యాన్సర్ రహిత సమాజం కోసం పాటు పడుతున్న గౌతమి ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.. పవిత్ర మైన వైద్య వృత్తి నిర్వహిస్తూ ప్రజల్లో మార్పు కోసం సామాజిక సేవా చేస్తున్న గౌతమి ఫౌండేషన్ మరెన్నో గొప్ప కార్యక్రమమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. రామడుగు మండలం కొక్కెర కుంట గ్రామాన్ని దత్తత తీసుకొని 2ఎకరాల్లో సేంద్రియ వ్యవసయం చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. పురుగుల మందుతో వ్యవసాయం చేయడం వలన చాలామంది దీర్ఘ కాలిక వ్యాధులు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కాలంలో చిన్నపిల్లల నుండి యువకులు సైతం క్యాన్సర్, గుండె జబ్బుల భారిన పడుతున్నారని , ప్రతి ఒక్కరు తమ ఆహార అలవాట్లను, జీవన శైలిలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ,డా.రామ్ కిరణ్ పొలాస కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్ తోటరాములు,మీడిదొడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు
### పోలీసుల కౌన్సిలింగు పెళ్ళికి సిద్ధమైన ప్రేమికులు


2 లో




# వైభవంగా సీతారాముల నాకబలి



ఇల్లందకుంట ఏప్రిల్ 09(మనం న్యూస్): అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున చక్రస్నానం కార్యక్రమం నిర్వహించి రాత్రి 12 గంటల సమయంలో స్వామివారిని ఆలయ మాడవీధుల గుండా ఊరేగిస్తూ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో స్వామివారి పుష్పయాగం (నాకబలి) అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసి భక్తజన సందోహంతో వేదమంత్రోత్సనుల మధ్య పుష్పయాగ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రామాచార్యులు వంశీధర్ ఆచార్యులు నిర్వహించగా గాత్ర మొహంతో భక్తిని రంజింకే పాటలు పాడుతూ భక్తుల హృదయాలను దోచుకున్న తనుగుల లక్ష్మీనాచారి బృందం ఎంతగానో ఆకట్టుకుంది ఆలయ కార్యనిర్వణాధికారి కందుల సుధాకర్ భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ కనుమల్ల విజయ గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌ను అద్భుత నగరంగా తీర్చి దిద్దుతాం

### పలు అభివృద్ధి పనులకు మంత్రి గంగుల , మేయర్ సునీల్ రావు భూమి పూజ

కరీంనగర్ ,ఏప్రిల్09( మనంన్యూస్)రానున్న రోజుల్లో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తమని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ గంగుల కమలాకర్ పేర్కొన్నారు.ఆదివారం నగర పాలక సంస్థ 14,59 వ డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి జూసునీల్ రావు తో కలసి మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేసారు.

59 వ డివిజన్ లో 10లక్షలతో సీసీ రోడ్డు పనులకు, వెంకటేశ్వర ఆలయ తోరణం నిర్మాణ పనులకు ,14 వ డివిజన్ లో 19లక్షలతో సీసీ రోడ్డు,10 లక్షలతో రెడ్డి సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు. తెలంగాణ రాకముందు కరీంనగర్ లో అభివృద్ధి లేదు అని నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవ చేస్తున్నానని గుర్తు చేశారు.ప్రజల సహకారంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని తనను గెలిపించిన ప్రజలు శభాష్ అనే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నగరంలో సీఎం సహకారంతో నగర రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో నగర రూపురేఖలని మారిపోయాయని,ఇప్పటికే కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిందనితెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిండిగాల మహేష్, గందే మాధవి మహేష్ , బోనాల శ్రీకాంత్ రాజేందర్ రావు , ఐలందర్ యాదవ్ రెడ్డి సంక్షేమ సంఘం శ్రీనగర్ సప్తగిరి కాలనీ అధ్యక్షుడు చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, గడ్డం జగత్ పాల్ రెడ్డి,గడ్డం ప్రశాంత్ రెడ్డి, కోట భాస్కర్ రెడ్డి,మొగుసాల వెంకటేశ్వర రెడ్డి, ముసుకుల రామకృష్ణారెడ్డి,పోరెడ్డి శ్రీహరి రెడ్డి,చొల్లేటి పాపిరెడ్డి తదితర రెడ్డి భాందవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్యమతస్తుల చర్యలను ఖండించిన విహెచ్‌పి ,భజరంగ్‌దళ్



కరీంనగర్,ఏప్రిల్09 (మనంన్యూస్) రేకుర్తిలోని సుబ్రహ్మణ్యస్వామి స్వయంభు గా వెలసిన గుట్ట పైన పవిత్రంగా కొలుచుకునే సుబ్రహ్మణ్యస్వామి గుడికి వెళ్లేదారిలో ఓంకారం గుర్తులను చెరిపేసి అన్యమ తస్తులు ఆదివారం తమ గుర్తులను వేశారని విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకష్ణారెడ్డి ఆరోపించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా న్నాయని తెలిపారు. ఇది హిందువులపై జరుగుతున్న కుట్రలో భాగమే అని ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా హిందువులు అందరూ కలిసి పోరాడాలని అన్నారు. జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, నగర కార్యదర్శి మనోజ్ లాహోటి, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,భక్తులు అందరూ కలిసి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాల మహానాడు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్,ఏప్రిల్ 09( మనంన్యూస్): మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 12న శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించే మాల, మాల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళనం కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఆదివారం హుజూరాబాద్ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు నీరటి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, శంకరపట్నం మండల అధ్యక్షుడు కత్తెర మల్ల కృష్ణ స్వామి, సొల్లు బాబు, కత్తెరమల్ల సదానందం, నర్సింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంఏ సలీం



హుజురాబాద్ ఏప్రిల్ 09( మనం న్యూస్) హుజురాబాద్ లారీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రోజు క్యాంపు కార్యాలయంలో నిర్వహించగా లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.ఏ.సలీం, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి జానీ బాయ్, సెక్రటరీగా ఎస్ కె కాజా బాయ్, జాయింట్ సెక్రటరీగా బండ తిరుపతి, క్యాషియర్ గా ఎం జనార్దన్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సలీం పేర్కొన్నారు. తమ విజయానికి కారణమైన అసోసియేషన్ వారందరికీ అందుబాటులో ఉండి వారి సేవలు అందిస్తామని తెలిపారు.

# ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న వైనం

## రెవిన్యూ, ఎస్సారెస్పీ అధికారుల తీరు

మెట్ పల్లి,ఏప్రిల్ 09(మనం న్యూస్) ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా రెవిన్యూ, ఎస్సారెస్పీ అధికారులు తీరు ఉందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే గత మూడు నెలల క్రితం పట్టణంలోని బస్సు డిపో నుండి వేంపేట వెళ్ళు రోడ్డులో రైల్వే బ్రిడ్జి దాటిన తర్వాత ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటర్ కాలువను ఆక్రమించుకొని ఓ వ్యక్తి నిర్మాణం చేసుకోగా ఈ నిర్మాణం వార్త మనం దినపత్రికలో ప్రచురితం కాగా రెవెన్యూ అధికారులు, ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు గత 20 రోజుల క్రితం జాయింట్ సర్వే నిర్వహించారు . డిస్ట్రిబ్యూటర్ కాలువ ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు . కానీ నేటి వరకు అక్రమ నిర్మాణం తొలగించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఏమైనా ఆమ్యా ఆమ్యా లు చేతులు మారాయా అని పట్టణ ప్రజలు వాపోతున్నారు .ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ అక్రమ నిర్మాణాన్ని తొలగించేలా చూడాలని



పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బల్మూరివెంకట్ చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లందకుంట ఏప్రిల్09( మనం న్యూస్)మండల కేంద్రంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావు రామకృష్ణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్యంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష రాస్తూ లీకేజీలో డిబార్ ఐన హరీష్ యాదవ్ అనే విద్యార్థి కోసం పాలమూరు వెంకట నరసింహారావు విద్యార్థి ఇంటికి వెళ్లి జరిగిన విషయం తెలుసుకొని తన డిబార్ రద్దు కోసం హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ వేసి యధావిధిగా పరీక్షలు రాసేందుకు అనుమతిని తీసుకోని రావడానికి కృషి చేసిన బల్మూరు వెంకట్ విద్యార్థి తరపున కొట్లాడి తనకు న్యాయం జరిగేలా చూశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంగిలే రామారావు ,వంగ రామకృష్ణ ,కనుమల సంపత్ ,శనిగరపు రాము, గొడిశాల పరమేష్, గంగారపు మహేష్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి ,అరెల్లి రమేష్ గౌడ్,మోహన్ రెడ్డి, గుండారపు సాయికుమార్, జిల్లెల్ల సందీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి వంశీ, కళ్లెం అజయ్ రెడ్డి, బుర్ర శరత్, పరకాల అనిల్, అల్లకొండ ప్రశాంత్ రెడ్డి రౌతు రాజు ,అమృత శివ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.వంశీ వీరన్న యూత్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ముద్దసాని వర్ధంతి వేడుకలు



ఇల్లందకుంట ఏప్రిల్09( మనం న్యూస్ )మండల కేంద్రంలో ముద్దసాని దామోదర్ రెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దొండపాటి రమణాకర్ రెడ్డి మాట్లాడుతూ ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు. మరువలేనివి అని ఎమ్మెల్యే గా, మంత్రిగా హుజూరాబాద్ నియోజక వర్గంలోని ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులలో రాజకీయ చైతన్యం కల్పించిన వ్యక్తి అని,నియోజక వర్గం లో రోడ్లు,హాస్పిటల్స్ ,గృహాలు నిర్మించారు అని అన్నారు. ఈకార్యక్రానికి జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారాయణ, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఇరువాల శ్రీనివాస్, ప్రస్తుత సర్పంచులు దీలిప్ రెడ్డి,సదానందం సరిగొమ్ముల,పుట్ట రాజు పోడేటి వేణు, ,మరపల్లి ప్రశాంత్. శ్రీకాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ సారయ్య మృతి తీరని లోటు



మంథని,ఏప్రిల్ 09 మనం న్యూస్ : సీనియర్ జర్నలిస్టు సారయ్య అకాల మృతి జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు అంకరి కుమార్,పోతరాజు సమ్మయ్య అన్నారు. ఆదివారం స్థానిక మంథని ప్రెస్ క్లబ్‌లో సారయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా పత్రికా రంగంలో పనిచేసి అందరికీ అప్తుడిగా ఉన్నాడన్నారు. మంథని నియోజక వర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన నారా సారయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం ఆయన ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాష్,క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మొత్కూరి శ్రీనివాస్,మాజీ కార్యదర్శి ఆర్ల బాపు,సీనియర్ పాత్రికేయులు కంది కృష్ణారెడ్డి,రావుల తిరుమల్,గంధం ఆంజనేయులు,లక్కకుల నాగరాజు,బాసాని సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు

### పోలీసుల కౌన్సిలింగు పెళ్ళికి సిద్ధమైన ప్రేమికులు

ముత్తారం,ఏప్రిల్ 09 మనం న్యూస్ : ముత్తారం మండలం,ఖమ్మంపెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువతీ యువకులు కొంతకాలంగా ప్రేమించుకున్నారు. హైదరాబాదులో ఆ ప్రేమికులిద్దరూ కలిసి ఉన్న సమయంలో ఏర్పడిన మనస్పార్థాలు ప్రియురాలిని ప్రియుడు నిరాకరించాడు. ఇద్దరిదీ ఒకే గ్రామం కావడంతో ప్రియుడు పోలిశెట్టి రాకేష్ ఇంటిముందు ఆదివారం ప్రియురాలు వడ్లకొండ పుష్ప బైఠయించారు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతో ప్రియుడి ఇంటి ముందు ఆందోళన దిగినట్లు ప్రియురాలు పుష్ప ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రియుడు అతని కుటుంబ సభ్యులు ముందస్తుగానే ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లిన ప్రియురాలు తాళం వేసి ఉన్న ఇంటి ముందు ఆందోళన చేసింది. ఈ విషయం తెలుసుకున్న ముత్తారం పోలీసులు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రియురాలు ఇచ్చిన సమాచారంతో ప్రియుడు రాకేష్ ను పిలిపించి కౌన్సిలింగ్ చేశారు. పెద్దల సమక్షంలో పెళ్లికి ఒప్పందం కుదిరించారు. దీనితో ప్రియురాలు పోరాటం ఫలించింది.

## కేశవపట్నం వీనస్ హాస్పిటల్‌లో నేడు ఉచిత ఓపి

శంకరపట్నం,ఏప్రిల్09(మనం న్యూస్)్మే శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం వీనస్ హాస్పటల్ లో నేడు డాక్టర్ ఆదిత్య కిషోర్ (ఎండి జనరల్ ఫిజీషియన్) చే ఫ్రీ డాక్టర్ చెకప్ చేయబడునని వీనస్ హాస్పిటల్ మేనేజ్మెంట్ సజ్జనం వేణు , మామిడిపల్లి దిలీప్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ ఉచితంగా ఓపి ని అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ముమ్మందు అన్ని రకాల అత్యుత్తమ వైద్య సేవలు వీనస్ హాస్పిటల్ లో మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య సేవల ఓపి కొరకు నేడు హెల్ప్ లైన్ నంబర్ 9000848001,9000858001 ను సంప్రదించాలని కోరారు.

# మజీద్ కమిటీ బాధ్యతలు వెంటనే అప్పగించాలి

## ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి ముస్తఫా




రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 9, (మనం న్యూస్): మజీద్ కమిటీయే నిర్వహించిన ఎన్నికలలో ప్రజలు వేసిన ఓటుతో గెలుపొందిన వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని మజీద్ కమిటీ అధ్యక్షులు ముస్తఫా అన్నారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మజీద్ కమిటీ ఎన్నికలలో గెలుపొందిన ముస్తఫా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నికైన తనను కాకుండా ప్రజలు బహిష్కరిస్తే ఓడిపోయిన వ్యక్తి, ఎన్నికల అధికారి కుమ్మక్కై రహస్య ప్రదేశంలో మజీద్ కమిటీ అధ్యక్ష బాధ్యతలను ఒకరికొకరు అప్పగించుకున్నారని తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల 12వ తేదీన జరిగిన మజీద్ కమిటీ ఎన్నికలలో 58 ఓట్ల తో తాను గెలుపొందగా అధ్యక్ష బాధ్యతలను మాజీ అధ్యక్షుడు ఎండి యూసుఫ్ అప్పగిస్తానంటూ చెబుతూ మజీద్ కమిటీ నిబంధన ప్రకారం 15 రోజుల్లో అప్పగించాల్సి ఉండగా అప్పగించకుండా తాత్సారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఓడిపోయిన ఎండి సలీం యూనోస్ అనే అనే వ్యక్తికి ఎన్నికల అధికారి ఎండి వహీద్, మాజీ అధ్యక్షుడు ఎండి యూసుఫ్ కుమ్మక్కై ఎండి సలీంకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్ అనే వాదన లేవనెత్తుతూ పొంతన లేని సాకులు చెబుతున్నారని అన్నారు. వారి కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి ఎండి యూసుఫ్ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి ఎలక్షన్ అధికారి వహిత్తో కుమ్మక్కై అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని మండిపడ్డారు. ప్రజలందరూ తనవైపు ఉండి మద్దతు పలుకుతున్నారని అన్నారు. దీని విషయమై వచ్చే శుక్రవారం లోపు పరిష్కారం చూపనట్లయితే నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఒక్కొక్కరి వద్ద ఓటు వినియోగం కొరకు 1200 రూపాయలు చందా కట్టించుకొని, ఎన్నికలు నిర్వహించి మరీ ఎన్నికలలో గెలుపొందిన వ్యక్తినే అధ్యక్షుడిగా నియమించినట్లయితే మరి ప్రజల సొమ్ము ఎందుకు వృధా చేసినట్లు అవుతుందన్నారు. ఎన్నికలు దేనికొరకు నిర్వహించినారో సమాధానం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి జాకీర్, ఖాజా, ఇంతియాజ్, శంషు మన్సూర్, ఎండి ఎజాజ్ ,బాబా తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో మొదలైన బీరప్ప పెద్ద పండుగ

### 14 వరకు బీరప్ప పెద్ద పట్నాలు



చిగురుమామిడి, ఏప్రిల్09 (మనంన్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో బీరప్ప పెద్ద పండుగ మహోత్సవం వేడుకలు బీరప్ప కురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రారంభం అయ్యాయి. శనివారం రాత్రి,వీర గంధాలు, లింగాలు తెచ్చే కార్యక్రమను ఘనంగా నిర్వహించారు.బీరప్ప కథకులు వివిధ వేషధారణలతో పలు వీధుల గుండా బోనాలు నెత్తిన పెట్టుకొని చెరువు వద్దకు చేరుకొని లింగాలను తీసుకొచ్చారు. ఆదివారం బియ్యం సుంకు పట్టుట,రాత్రి బోనాలు తెస్తారన్నారు.సోమవారం కళ్యాణం,మంగళవారం గ్రామంలో కథ, బీరప్ప కథ నిర్వహిస్తున్నట్లు వివరించారు.బుధవారం నాగేల్లి పట్నం,తదితర కార్యక్రమాలను ఈనెల 14వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీరప్ప ఆలయానికి కొత్త కలర్లు వేసి అందంగా అలంకరించారు.బీరప్ప ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, టెంటు, త్రాగునీరు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీరప్ప కురుమ సంఘం సభ్యులు చిగుర్ల కుమార్,పోచయ్య, రాయి కంటి రాజయ్య,సున్నం ప్రసాద్,గోవిందు సాధి, వట్టి మహేష్, పిరాల రవీందర్, చిగుర్ల వేణు, పిరాల శ్రీను, కంప గంగుల్, కంప సదానందమ్,వట్టి మల్లయ్య,కంప ఒదయ్య, మళ్ళాయ్య, వట్టి రాజు, మొగిలి సునీల్, కంప రాజయ్య, అనిల్,రాజు,వంశీ,పిల్లి రమేష్, మావురపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు ఘన నివాళి



మల్లాపూర్,ఏప్రిల్ 09 (మనంన్యూస్): మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అనారోగ్య కారణాలతో గత ఐదు రోజుల క్రితం ఆకస్మికంగా మరణించగా మండలంలోని గుండంపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా, సుప్రీంకోర్టు న్యాయవాది ప్రజలకు పలు సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం రాజ తిరుపతి, లక్ష్మారెడ్డి, అంతడుపుల నర్సయ్య, మార్గం బుచ్చిరెడ్డి, లక్ష్మీనారాయణ, సురేష్, మధు, క్రాంతి, నవీన్, మేకల శీను, విజయ్, నవీన్ తదితరులు ఉన్నారు.



## సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ నాయకులు విఫలం

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్,ఏప్రిల్ 09( మనంన్యూస్): అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. రోడ్లు, డ్రెయినేజీలు చెడిపోవడమే కాకుండా పలుసమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్రూం ఇల్లు కోసం దరఖాస్తుచేసుకొని ఆరుసంవత్సరాలైనా అతీగతీలేదని భాధపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, యనమల మంజుల, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య,దండి రవీందర్,జీడీ రమేష్, కుమ్మరి ఆంజనేయులు,మెగా సాయిరాం,షబానా మహమ్మద్ ,ముల్కల కవిత,ముక్క భాస్కర్,మెతుకు కాంతయ్య, జీలకర రమేష్, రాజేంద్ర ప్రసాద్,శేహెన్న, నదీం,కీర్తి కుమార్,దాసరి లక్ష్మి నారాయణ, ఇరుగుల్ల శ్రీకాంత్, అజ్మత్, అనీఫ్, లింగన్న, సోహెల్, కమల్,అనిల్, బబ్లూ, శేకర్,రామ్మూర్తి,వెంకటేష్, మహేందర్ ,ఆంజనేయులు,నరేష్ ,కార్తిక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి గాయాలు



హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9,(మనం న్యూస్) : మండలంలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం గౌడ కులస్థుల పంచాయతీ జరిగింది. ఈ పంచాయతీలో గౌడ కుల పెద్ద మనిషి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఈ నెల 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



కరీంనగర్,ఏప్రిల్09(మనం న్యూస్): ఈ నెల 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. వి కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలు ఈ నెల 11 తేదీన ఉదయం10గంటలకు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా, విజయపురి కాలనీ మల్కాపూర్ రోడ్ ,కరీంనగర్ మహాత్మా జ్యోతిభా పులే విగ్రహం వద్ద నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు వివిధ కుల సంఘాలు, ప్రతినిధులు, జిల్లా ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొనాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కర్ర శ్రీహరి



చిగురుమామిడి ఏప్రిల్09(మనం న్యూస్): మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడు శనిగరం అంజనేయులు ఇటీవల క్రికెట్ ఆడుతూ హుస్నాబాద్ లో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి ఆదివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఆయన హామీ ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన కాశబోయిన రాజయ్య,గందె సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, అలయ చైర్మన్ తాళ్ళపల్లి సంపత్ కుమార్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము కొంరయ్య, నాయకులు ఆలయ మాజీ చైర్మన్ తాళ్ళపల్లి రాజయ్య గౌడ్, ఆలయ ధర్మకర్త,నాంపెల్లి కొంరయ్య,గందె సంపత్ కుమార్, తాళ్ళపల్లి కిరణ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించి నయువ నాయకుడు సంజయ్



మెట్ పల్లి, ఏప్రిల్09( మనం న్యూస్ ): మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మరణించగా ఆదివారం బిఆర్ఎస్ యువ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కు నివాళులు అర్పించి , ఆయన కుటుంబ సభ్యులను పరామర్శి ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్‌పల్లి చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల కోసం అనేక ఉద్యమాలు చేశా

## ఎమ్మెల్యేగా ప్రజలు ఒక అవకాశం కల్పించాలి

### ఆత్మీయ సమ్మేళనంలో పాతపల్లి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ఏప్రిల్ 9 (మనం న్యూస్):- గులాబీ జెండా నీడలోనే ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం గోదావరిఖనిలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఊర్వశి టాకీస్ నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్,కేటీఆర్ మార్గదర్శకంలోనే తాను పనిచేస్తున్నానని ,గులాబీ జెండాను వదిలేది లేదని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం 1979లో జైలుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యమాల గడ్డగా ఉన్న సింగరేణి చీకటి సూర్యుల సాక్షిగా అనేక అసంఘటిత కార్మికుల సంక్షేమం,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,ప్రజల ప్రగతితే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుంటామనుకుంటే కొంత మంది అవకాశవాదులు,అవినీతిపరులు,వందలాది కోట్లు లూటీ చేసిన బ్రోకర్లకు ఏజెంట్లుగా మారి, బ్రోకర్లను అడ్డుపెట్టుకొని నిరుద్యోగుల సొమ్ము కాజేసిన కొంతమంది నాయకులు తన సమావేశం జరగకుండా



చూడాలని కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది

అవకాశవాదులుఅభివృద్ధిని అడ్డం పెట్టుకొనిఅభివృద్ధి చేసే నాయకులకు మచ్చ తెచ్చే విధంగా ప్రయత్నిస్తూ,వారి మంచితనాన్ని ఆసరాగా చేసుకుని అవినీతికి పాల్పడడమే కాకుండా వందలాది కోట్లు సంపాదించుకొని పార్టీ పరువు ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు మార్గదర్శకం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తాను టిడిపిలో పనిచేసినప్పుడే కెసిఆర్ ఇచ్చిన శిక్షణ తరగతులకు ఆకర్షితులై కెసిఆర్ అంటే నిజమైన నాయకుడని అభివృద్ధి చేయగలిగే దమ్మున్న నేత అని తెలిపారు.అదే విధంగా గులాబీ జెండా నీడలో కేసీఆర్ అడుగుజాడల్లో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రామగుండం అభివృద్ధి చెందాలంటే ప్రజల సంక్షేమం,కేసీఆర్ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరే విధంగా పని చేయాలనే సంకల్పం తనకు ఉందన్నారు.ఆదర్శవంతమైన కార్పొరేటర్ గా పనిచేయడం జరిగిందని తన వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగకపోయినా తాను బహిరంగ విచారణకు సిద్ధమని పేర్కొన్నారు. తన వార్డులో ఎవరి వద్ద నుంచి అయినా ఒక్క పైసా అవినీతికి పాల్పడినట్లు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించాలని రామగుండం ప్రజలను కోరారు.అసెంబ్లీకి అవకాశం ఇచ్చిన కార్పొరేషన్ కి అవకాశం ఇచ్చిన ఏ చిన్న పదవి ఇచ్చినా కేసిఆర్ కనుసన్నల్లో కేటీఆర్ ఆదేశాల మేరకు పని చేస్తానన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షులుగా అయిత మహేష్



జమ్మికుంట ఏప్రిల్09( మనం న్యూస్) :వర్తక సంఘం అధ్యక్షులుగా అయిత మహేష్ ఎన్నికయ్యారు.జమ్మికుంట పట్టణంలో ఆదివారం జరిగిన వర్తక సంఘం ఎన్నికల్లో ఉత్కంఠ నెలకొంది. 13సంవత్సరాల తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో వైశ్య కులస్తులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వైశ్యుల ఓట్లు మొత్తం 89ఉండగా, 81ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పోటీలో అయిత మహేష్, కొండ్ల పాపయ్య ఉన్నారు. అయిత మహేష్ (కుర్చీ గుర్తుకు) 42ఓట్లు రాగా, కొండ్ల పాపయ్య (ఫ్యాన్ గుర్తు)కు 38ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లనిదిగా గుర్తించారు. అంతకు ముందు ప్రధాన కార్యదర్శిగా రావికంటి రాజు, కోశాధికారిగా గంగిసెట్టి శివశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయిత మహేష్ మాట్లాడుతూ వర్తక సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడు వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ఎన్నికకు సహాయ, సహాకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కెసిఆర్

## కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 9 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కాపాడుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సుత్రాల కళవతి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును ఆమె భర్త రమేష్ కు ఎమ్మెల్యే చందర్,జిల్లా ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రాష్ట్ర మంత్రి కెసిఆర్ కల్పిస్తున్నారని తెలిపారు.కార్యకర్తలకు కొండంత అండగా సీఎం కేసీఆర్, మంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు నిలుస్తున్నారని,కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వారు



అండగా ఉంటున్నారని పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షున్ని సన్మానించిన కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 09, (మనం న్యూస్): ఇటీవల సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరుగగా అధ్యక్షునిగా గెలుపొందిన ఆకుల జయంత్, కోశాధికారి కాయితి మహేందర్ లను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆకుల జయంత్ కు, నూతన కార్యవర్గానికి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్‌కు తీర్థ ప్రసాదాల అందజేత



హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9,(మనం న్యూస్) : పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో ఆదివారం హుజూరాబాద్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ రాజ్య సభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు టీటీడీ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేష్ తిరుమల తిరుపతి దేవస్థాన తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తోగరు విద్యాసాగర్, కొండ గణేష్, సంపంగి రాజేందర్, తిరుపతి, సందమల్ల బాబు తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 9, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 11 వేల 360 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన దానికి కృతజ్ఞతగా బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఆదివారం బీజేపీ శ్రేణుకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శిరస్వాల్ కైలాస్, ఎనగంటి నరేష్, కౌన్సిలర్ బొల్గం నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి చెన్నమనేని కమలాకర్, పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం, ఆదిపెళ్లి శ్రీనివాస్, మోర శ్రీహరి, మ్యాన రాంప్రసాద్, నవీన్ యాదవ్, వంగ అనిల్ గౌడ్, సంగీతం సాయిరాం, మల్లడ పేట భాస్కర్, పోతు శ్రీనివాస్, సుంకోజి రమేష్ చారి, ఇంజపూరి మురళి, కోడం శ్రీనివాస్, మ్యాన బాలకిషన్ చిలుక శ్రీకాంత్, అంకారపు రాజు, రచ్చ రాహుల్, ఎలిగేటి ప్రసాద్ ఎనగందుల గణేష్, తుమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సన్నాహక సమావేశం



హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9,(మనం న్యూస్) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతోత్సవ కమిటీ సన్నాహక సమావేశం ఆదివారం జరిగింది. ఈ నెల 11న జయంతి జరగనన్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్, అధ్యక్షులు బుర్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, విగ్రహా ప్రతిష్టాపన కమిటీ అద్యక్షులు కొలిపాక సమ్మన్న ముదిరాజ్, కోశాదికారి ఎర్రబోజ్జు నారాయణ, ఉపాద్యక్షులు సాదుల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి అమరేందర్‌గౌడ్, చంద్రశేఖర్, ఎగ్గోజు ప్రసాద్, వోడ్నాల విజయ్, ఆడెపు సురేందర్, సహాయ కార్యదర్శి ఎనురి అశోక్, దండవేణి కొండల్ ముదిరాజ్, సోల్లు శంకర్, కార్యవర్గ సభ్యులు బొంగోని రవీందర్‌గౌడ్, ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, తిప్పవత్తిని విజయ్, సందెల వెంకన్న తదితరులు ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9,(మనం న్యూస్) : పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో ఆదివారం మాల మహానాడు ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మాల మహానాడు మండల కమిటీ బాధ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలా ద్యక్షుడు నీరటి రమేష్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, శంకరపట్నం మండలాద్యక్షుడు కత్తెర మల్ల కృష్ణ స్వామి, సొల్లు బాబు, కత్తెరమల్ల సదానందం, నర్సింగం, స్వామి తదితరులు ఉన్నారు.

## ఉదారత చాటుకున్న ఎమ్మెల్యే ఈటల



వీణవంక-ఏప్రిల్09(మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటలరాజేందర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన 30మంది వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌లోని ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. తమ పట్ల ఉదారత చాటుకున్న ఈటలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, లకోట వెంకన్న, బోయ కృష్ణ,మోర్తాలరఘువరణ్, ఇమ్రాన్, మేక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ట్రస్మా ఒలంపియాడ్‌లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి బహుమతులు

పెద్దపల్లి, ఏప్రిల్ 09(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ట్రస్మా ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి బహుమతులు గెలుచుకున్నారు. ట్ర స్మా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సాట్)లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొం దారు. ఈసందర్భంగా కరీంనగర్‌లోని రంగినేని గార్డెన్స్‌లో నిర్వహించిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ద్వితీయ ర్యాంక్ సాధించిన 7వ తరగతికి చెందిన జి.లక్ష్మీ ప్రణతి, వి.విహిత, 9వ తరగతికి చెందిన పి.వర్షిణిలు మరియు తృతీయ ర్యాంకు సాధించిన 7వ తరగతి పి.హన్విత, కె.అక్షయ, 9వ తరగతికి చెందిన ఎం.శ్రీవర్ధన్‌లు మరియు క్లాస్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన చాట్ల శ్రీమాన్ (5వ తరగతి), జంగపల్లి సాత్విక, కె. ఆరుష్ 6వ తరగతి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ట్రస్మా తెలంగాణ అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, సెక్రటరీ సిరిపురం సత్యనారాయణ, ఈఅభ్యాస్ అకాడమీ ఫౌండర్ ఫణి పవన్ గారి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు సాధించిన రాష్ట్ర స్థాయి అవార్డులను మీఉజ్వల భవిష్యత్తుకు ఒక సోపానంగా మలచుకోవాలని కోరుతూ విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన



కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నుండి తిరుపతికి నడిచేది ఒకే రైలు

**వారానికి రెండు రోజులే**

**ఆధాయమున్నా రైలు నడుపరా**

**టికెట్ కావాలంటే రెండు నెలలు ఆగాల్సిందే**

**ప్రయాణీకుల ఇబ్బందులు**



వీణవంక-ఏప్రిల్09 (మనం న్యూస్): కరీంనగర్ నుండి తిరుపతి పట్టణానికి ఒకే ఒక రైలు ఆది,గురు వారాలు (రెండు రోజులు)మాత్రమే నడుస్తుందని, తిరుపతికి వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు రెండు నెలలకు ముందే టికెట్ బుక్ చేసుకోవాల్సి వస్తుందని మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జున్నూతుల మధుకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ హయాంలో ప్రజల ఆంకాక్ష మేరకు కరీంనగర్ నుండి తిరుపతి కి వారానికి రెండు రోజులు రైలు నడిచేలా చొరవ తీసుకున్నాడని అన్నారు. కానీ వారానికి రెండు రోజులు కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్లే రైలు లో భక్తుల రద్దీ పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈవిషయంపై కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ చొరవ తీసుకొని కరీంనగర్ నుండి తిరుపతికి అదనపు రైలు మంజూరు చేయించి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

## అన్యమతస్తుల చర్యలను ఖండించిన విహెచ్‌పి ,భజరంగ్‌దళ్



కరీంనగర్,ఏప్రిల్09 (మనంన్యూస్) రేకుర్తిలోని సుబ్రహ్మణ్యస్వామి స్వయంభు గా వెలసిన గుట్ట పైన పవిత్రంగా కొలుచుకునే సుబ్రహ్మణ్యస్వామి గుడికి వెళ్లేదారిలో ఓంకారం గుర్తులను చెరిపేసి అన్యమ తస్తులు ఆదివారం తమ గుర్తులను వేశారని విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకష్ణారెడ్డి ఆరోపించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా న్నాయని తెలిపారు. ఇది హిందువులపై జరుగుతున్న కుట్రలో భాగమే అని ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా హిందువులు అందరూ కలిసి పోరాడాలని అన్నారు. జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, నగర కార్యదర్శి మనోజ్ లాహోటి, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,భక్తులు అందరూ కలిసి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాగు నీటి కాలువ బ్రిడ్జిపై ఏర్పడిన భారీ రంధ్రం

**ఆదమరిచి ప్రయాణిస్తే అంతేసంగతులు**



వీణవంక-ఏప్రిల్ 09(మనం న్యూస్) : మండలంలోని మల్లారెడ్డిపల్లి ఇసుక క్వారీ నుండి నిత్యం అధిక లోడుతో లారీలు ప్రయాణిస్తున్న కారణంగా రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ఇటీవలె మల్లారెడ్డిపల్లి-చల్లూరు గ్రామాల మధ్య గల బిటి రోడ్డు అక్కడక్కడ దెబ్బతినడంతో ఇసుక కాంట్రాక్టర్లు మట్టితో ప్యాచ్‌వర్క్ ను పూర్తి చేసుకొని అక్రమ ఇసుక రవాణాలను యధేచ్చగా కొనసాగిస్తున్నారు. అయితే పరిమితికి మించి ఇసుకను నింపుకొని నిరంతరం లారీలు ప్రయాణిస్తున్న కారణంగా ఈ రోడ్డు మార్గంలో ఉన్న డిబిఎం -6 ఉప కాలువ 13 ఎల్‌కెనాల్ మీద వేసిన ఓవర్‌బ్రిడ్జిపై పెద్ద రంధ్రం ఏర్పడి బ్రిడ్జి కూలిపోయేస్థితికి చేరింది. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి జంకుతున్నారు. ఈ రవాణా ఇలాగే కొనసాగితే బ్రిడ్జి కుప్పకూలిన పక్షంలో తమ పంటపొలాలకు సాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్లు తెరచి ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మాల మహానాడు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్,ఏప్రిల్ 09( మనంన్యూస్): మాల మహానాడుఆధ్వర్యంలో ఈనెల 12న శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించే మాల, మాల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళనం కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఆదివారం హుజూరాబాద్ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు నీరటి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, శంకరపట్నం మండల అధ్యక్షుడు కత్తెర మల్ల కృష్ణ స్వామి, సొల్లు బాబు, కత్తెరమల్ల సదానందం, నర్సింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.